# కామాక్షి కాసులపేరు

- వాసా ప్రభావతి




### ఈవారం ఆణిముత్యం

ప్రియదత్త పాఠకులకు, మామూలు కథలతో బాటు వారం, వారం నాటి-నేటి మేటి రచయితల కథలు ఒక్కొక్కటిగా అందించ సంకల్పించాము. కథా రచనపట్ల అవగాహన పెంపొందించుకునేవారికి, కథా రచయితగా రాణించాలని ప్రయత్నించేవారికి ఈ కథలు మార్గదర్శకంగా, శిక్షణా పరికరంగా ఉపయోగించగలవు.

ఈ వారం ప్రముఖ కథా రచయిత్రి వాసా ప్రభావతి రచన 'కామాక్షి కాసులపేరు' ప్రచురిస్తున్నాం. – ఎడిటర్

**"అమ్మా! అమ్మా! నాకు కాసుల పేరు చేయించవా?"**

**"కాసులపేరా? అదేంకోరికే తల్లీ! కాసులపేరు చేయించడమంటే మిఠాయి పొట్లం కొనడమనుకున్నావా? అయినా అంత డబ్బు మన కెక్కడిదే?"**

"నాకదంతా తెలీదమ్మా! నువ్వు కాసుల పేరు వేయించవలసిందే! నేను అడిగినప్పుడల్లా నువ్వు" లంగా వోణి వేసుకున్నప్పుడు చేయిస్తాలే అనేదానివి. ఇదిగో ఇప్పుడు వోణీలు

వేసుకుంటున్నాగా! ఇప్పుడు కాసుల పేరు చేయించవలసిందే!"

"అలా అనకే కామాక్షి! ఈ అప్పడా లొత్తుకుని బతుకుతున్నాం! మనకి కాసులపేర్లు ఎక్కడ నుంచి వస్తాయె? ఆశకేనా అంతుం దాలి. సైకిలే నడపలేనమ్మ విమానం నడుపుతా నందిట! ఇల్లే గడపలేని నేను నీకు నగలేం చేయించగలనే!"

"నాకదంతా తెలీదమ్మా! నువ్వు కాసుల పేరు చేయించకపోతే పేరమ్మత్త కూతురు పెళ్ళికి రానేరానమ్మా!"

"అలా పేచీపెడితే ఎలాగే కామాక్షీ! మీ నాన్న బతుకుంటె నాకీ తిప్పలుండేవి కాదమ్మా! ఈ అప్పడాలసైజులో కాసులపేరు చేయించి నీ కోరిక తీర్చేవారు. బొద్దుగా ఉండే నీ మెడ ఎంత నిండుగా ఉండేదో! నువ్వెంత కలకల్లాడి పోయేదానివో? నీ మెడలో కాసుల పేరు చూసే యోగం నాకు లేదమ్మా!" ఆ మాటలంటుంటే ఆవిడ కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"అలా అనకమ్మా! ఎలాగైన కాసుల పేరు చేయించమ్మా!"

"నాకూ చేయించాలనే ఉంది! ఈ అప్పడాల సంపాదనతో మనిద్దరమే బతకలేక పోతున్నాం! ఇంక మనకి వస్తువులు, వాహ నాలు ఎక్కడవే! అయినా ఆ కాసులపేరుకే నీ మెడలో మెరిసే అదృష్టం లేదేమో!"

"మనం అప్పుడప్పుడు దాచుకునే నోట్లు న్నాయి కదమ్మా! రోజూ దాచే చిల్లరుంది కదమ్మా! అవన్నీ లెక్కపెట్టుకుని చూసుకుందా మమ్మా!"

"దానికేం భాగ్యం! అలాగే లెక్క పెట్టుకుందాం! అంతా లెక్క పెడితే నాలుగైదు వందలుండవచ్చేమో? కాసులపేరు ఖరీదు వేలలో ఉంటుందమ్మా! స్టీలు కంచానికి వెండి కంచానికి ఎంత తేడాయో తల్లీ! అయినా వెళ్ళి పట్టుకురా!" కామాక్షి ముఖం కాసుల పేరు వేసుకున్నంత వెలిగిపోయింది. లోపలకి ఒక్క పరుగు పెట్టింది. లలితమ్మ తిరిగి అప్పడా లొత్తడంలో నిమగ్నమయింది.

కామాక్షి చిల్లర దాచిన అన్ని రకాల డబ్బాలు అక్కడకు పట్టుకొచ్చి పెట్టింది. తల్లికి ఎదురుగా పాత తుంగచాప పరచి కూర్చుంది.

"కాసేపు అప్పడాలాపమ్మా!" అంటూనే ఒక్కొక్క డబ్బా తెరచి తుంగ చాపమీద గుమ్మరించడం మొదలు పెట్టింది. లలితమ్మ అప్పడాల కర్ర, పీట పక్కకు జరిపింది. మరో వైపు నుంచి ఆవిడకూడా లెక్క పెట్టడం ప్రారం భించింది.

"అమ్మా! నేను లెక్క పెట్టినవి మూడొంద లమ్మా! నీ దగ్గరెంతమ్మా!"

"ఇవి రెండొందలయాభై! ఈ డబ్బుతో కాసులపేరేమొస్తుందే తల్లీ! ఓ బంగారు ఉంగరం కూడా రాదే? "పోనీ ముక్కుకి ఓబే సరి చేయిస్తానే! ఆకు సంపెంగలాంటి నీ ముక్కుకి ఎంత అందమొస్తుందో!"

"పో! అమ్మా! నాకా బేసర్లు, గీసర్లు వద్దమ్మా! పోనీ వెండి కాసుల పేరు చేయిం చమ్మా! ఈ డబ్బుతో వచ్చేస్తుందమ్మా!" కామాక్షి తల్లి గడ్డం పట్టుకుని బతిమాలింది.

"వెండికాసుల పేరు చేయించడానికి ఓ పదిరోజులు పడుతుందే కామాక్షి! పేరమ్మత్త కూతురు పెళ్ళినాటికి కాసుల పేరుండదే?"

"అసలు నీకేమీ తెలీదమ్మా! మనూరు కంసాలి చేత చేయిస్తే అందరికి తెలిసి పోతుంది. అందరు చేయించేసుకుంటారు. ఇంక నా సరదాయేం తీరుతుంది. అందుకే మనం పట్నం వెళ్ళి అక్కడ కొనుక్కుందాం. అక్కడ తయారు చేసినవే అమ్ముతారమ్మా!"

"వెండి కాసుల పేరు వెలవెలబోతూ ఏం బాగుంటుందే? నాకేం నచ్చదే!"

"వెండి కాసుల పేరంటే బంగారు పూత పూస్తారమ్మా! పచ్చగా మెరిసిపోతూ ఉంటుం దమ్మా! అందరూ బంగారందే అనుకుంటారు. పొద్దుటే పట్నం వెడదామమ్మా!"

"కానీ కామాక్షీ! పట్నం వెళ్ళి రావడానికి ఏభై రూపాయలవుతుంది! ఆ కాసులపేరు కొనడానికి డబ్బు చాలుతుందంటావా?!!

"చాలుతుందమ్మా! ఇంకేమీ ఆలోచించకు! పట్నం వెడదామమ్మా!"

"అలాగేనే తల్లీ! ఇలాగైనా నీ కోరిక తీరితే నాకంతే చాలే తల్లీ!"

ఆ రాత్రి ఇద్దరూ పడుకున్నారు. కాని ఇద్దరికి కంటినిండా నిద్ర లేదు.

"ఎప్పుడు తెల్లారుతుందా! ఎప్పుడు కాసులపేరు కొనుక్కుని మెళ్లో వేసుకుందామా" అని కామాక్షి కలవరిస్తూనే వుంది.

"ఎప్పుడు పట్నంలో రిక్షామీద తిరుగు దామా" అని లలితమ్మ కలలు కంటూనే ఉంది.

లలితమ్మకి పట్నంలో తిరగాలంటే చాలా సరదా. పల్లెలోనే పుట్టింది. పల్లెలోనే పెరి గింది. పల్లెలోనే కాపురం. అందుకే పట్నమంటే మొదటినుంచీ సరదా! భర్త ఉన్నప్పుడు తరచు అతనితో పట్నంవెళ్ళి బజార్లు తిరిగేది. మాట్నీ సినిమా చూసి హోటల్లో టిఫిన్ తిని రాత్రికి యిల్లు చేరేది.

ఇప్పుడలా తరచు పట్నం వెళ్ళడానికి వీలు లేదు. చేతిలో డబ్బూలేదు. ఈ వంకనైనా పట్నం వెడుతున్నందుకు లలితమ్మకు చాలా సంతోషంగా ఉంది.

తెల్లవారకుండానే ఇద్దరూ పట్నం వెళ్ళే

## తాగుడు మూతలు



జీతమందిన వెంటనే
బుద్ధి మందు నిషాతో
రోడ్డులన్నీ కొలుస్తూ
ఊగుతూ జోగుతూ
ఆగుతూ సాగుతూ
అప్పుడప్పుడూ హఠాత్తుగా
బొక్కబోర్లా పడి లేస్తూ
లాలిమాటల్తో ఈల పాటతో
పచ్చగడ్డితో ముద్దులాడ్తూ
పచ్చి బూతు కూతలతో
భూతలస్వర్గాన విహరిస్తూ
నవరాత్రి ఇంటికి చేరి
నానా రభస చేసే సారాకథ
నేటి మగువల మనోవ్యథ...

ఉదయం లేచి చూస్తే
హృదయం
ఆగినట్టే...
పాకెట్టు పూర్తిగా
ఖాళీ...
ఇప్పుడేం చెయ్యాలి?
తాకెట్టుకు పరుగెత్తాలి...
లాకెట్టు శ్రీమతి మెడలోది
రాకెట్టు స్పీడుతో తెంచేసి
బజారుకు జారుకోగా
బేజారె త్తిన ఇల్లాల్ని
ఘొల్లుమనిపించే సారాకథ
నేటి మగువల మనోవ్యథ...

– గుండాన జోగారావు

బస్సు ఎక్కారు. దుకాణాలు తెరచే సమయం కాకుండానే తల్లీ, కూతురు పట్నం చేరుకున్నారు. ఇద్దరి సంతోషానికి అంతులేదు.

బస్సు స్టాండులో రిక్షా ఎక్కారు. సాంబయ్య దుకాణం దగ్గర రిక్షా దిగారు. సాంబయ్య దుకాణం పెసరట్లకి అల్లప్పచ్చడికి చాలా ప్రసిద్ధి. ఇద్దరూ పెసరట్లు తిని కాఫీ తాగారు.

"ఎన్నాళ్లికి తిన్నానో ఈ పెసరట్లు. చచ్చిపోయిన జిహ్వ తిరిగి వచ్చిందనుకో."

"ఏం పెసరట్లే అమ్మా! అదిగో గడియారం చూడమ్మా! దుకాణాలు తెరిచేస్తారె. నడు నడు" కామాక్షి తల్లిని తొందరచేసింది.

ఇద్దరు తిరిగి రిక్షా ఎక్కి వెండి దుకాణాల దగ్గర దిగారు. దుకాణాల పేర్లు చూసుకుని ఒక దుకాణంలోకి వెళ్లారు. ఎదురుకుండా అనేక వస్తువుల మధ్యలో కామాక్షి కంటికి కాసుల పేరు కనిపించింది.

"అమ్మా! కాసులపేరు!" అంటు ఉత్సాహం ఆపుకోలేక గట్టిగా అరిచింది.

దుకాణం యజమానితో సహా అందరూ కామాక్షి వైపు ఆశ్చర్యంగా చూసారు. అవేమీ పట్టించుకునే స్థితిలో లేదు కామాక్షి.

"ఆ కాసుల పేరు చూపించు నాయనా" అంటూ లలితమ్మ ఓ బల్ల ముందు కూర్చుండిపోయింది. ఆమె పక్కన కామాక్షి చేరింది.

షోకేసులోంచి కాసులపేర్లు వరుసగా అక్కడ పెట్టారు. అన్నింటికంటె పొడవుగా ఉన్న కాసులపేరు చూసుకుంది కామాక్షి.

"అమ్మా! ఇది చాలా బాగుందే" అంది.

లలితమ్మ ఆ కాసులపేరు తూకం వేయించింది. అది ఎనిమిది వందలవుతుందన్నాడు దుకాణం యజమాని.

"నాలుగు, అయిదు వందల్లో కాసులపేరు చూపించు నాయనా" అంది లలితమ్మ. వాళ్ళు విసుక్కుంటూనే కాసుల పేర్లన్నీ తూచడం మొదలుపెట్టారు.

మొత్తానికి 450 రూ॥ ఒక కాసుల పేరు దొరికింది. కామాక్షి సంతోషానికి అంతులేదు.

"అమ్మా! బంగారు నీరు పోయించమంటారా?" అతనే అడిగాడు. కామాక్షి మనస్సు గాలిలో తేలిపోయింది. లలితమ్మ కూడా చాలా సంతోషించింది. అంత తేలిగ్గా బంగారం లాంటి కాసులపేరు దొరుకుతుందనుకోలేదు లలితమ్మ. బంగారు పూత పెడుతుంటె కామాక్షి పక్కనే కూర్చుంది. ఎండ వేడి భగ్గుమంటున్నా ఆమెకు తెలీడం లేదు. మొత్తం మీద బంగారు రంగులో మెరిసిపోతూ కాసులపేరు తయారయింది.

ఎర్రని కాగితంలో చుట్టి దాన్ని వెల్వెట్ కవరులో పెట్టి దాన్ని మరో ప్లాస్టిక్ డబ్బాలో పెట్టి ఇచ్చాడు యజమాని. లలితమ్మ డబ్బు ఇచ్చేసింది.

దాన్ని అందుకుంటుంటే కామాక్షి చేతులు వణికాయి. గుండె వేగంగా కొట్టుకుంది.

తల్లీ కూతుళ్ళు మరోసారి కాసులపేరు బయటకు తీసి చూసుకున్నారు.

"ఎంత అందంగా ఉందోనమ్మా! నేను ఇలాంటి కాసులపేరే కావాలనుకున్నానమ్మా!"

"అంతా నీ అదృష్టం కామాక్షి!"

"అమ్మా! అమ్మా! వేసుకు చూస్తానే" కామాక్షి మారాం చేసింది.

"దానికేం! అలాగే వేసుకు చూడవే?"

కామాక్షి వెంటనే కాసులపేరు మెళ్లో వేసుకుంది. వెళ్ళి అద్దం ముందు నిలబడింది.

"ఎంత మెరిసిపోతోందే అమ్మా!"

కూతురు మెడ చూడగానే లలితమ్మ కళ్ళలో ఆనందబాష్పాలు నిలిచాయి. కూతురు మెడనిండుగా కనబడింది.

"కాసుల పేరు ఎన్ని తులాలండీ" అప్పుడే షాపులో అడుగు పెట్టిన ఒకమ్మాయి అడిగింది.

లలితమ్మ నోరు తెరిచి ఏదో చెప్పబోయింది. అంతలో షాపు యజమాని "అది వెండి కాసులపేరండీ! ఇదిగో ఈ మోడలే! బంగారు పూత పెట్టించుకున్నారండీ" అంటూ మరో వెండి కాసులపేరు చూపించాడు.

"ఎంత బాగుందండీ! నేనుకూడా కొనుక్కుంటానండీ" పక్కనే ఉన్న భర్తను అడిగింది.

"దానికేం కొనుక్కో" అన్నాడు భర్త.

"అమ్మా! మనం ఇక్కడే ఉంటే మన కాసుల పేరు చూసి ఎంతో మంది చేయించుకుంటారె.. మనం ఇక్కడనుంచి వెళ్ళిపోదాం" కామాక్షి మెల్లిగా తల్లి చెవిలో చెప్పింది. కామాక్షి మెడ నుంచి కాసుల పేరు తీసింది.

దుకాణం వాళ్ళు సర్దినట్లు గానే కామాక్షి సర్దుకుని చేతి సంచీలో పెట్టింది. తల్లి మరోసారి సంచీలో చేయి పెట్టి తడిమి చూసింది.

ఇద్దరు దుకాణం బయటకు వచ్చి రిక్షా మాట్లాడుకుని ఎక్కారు.

ఈసారి ఇద్దరు అయ్యర్ హోటల్ దగ్గర దిగారు. సంచీ మరో సారి చూసుకుని హోటల్లో అడుగుపెట్టారు.

హోటల్లో భోజనంచేసి ఇద్దరు తిరిగి వాళ్ళూరు వెళ్ళే బస్సు ఎక్కారు. వయస్సు మళ్ళిన లలితమ్మ బస్సులో కూర్చోగానే నిద్రపోయింది. కామాక్షి మాత్రం కాసుల పేరును తలచుకుంటూ కళ్ళు మూసుకోలేకపోయింది.

ఊరు రాగానే యిద్దరు బస్సు దిగి నడుచుకుంటూ ఇంటికి బయలుదేరారు.

"ఎక్కడి కెళ్ళావే కామాక్షీ" అని ఒకళ్ళు.

"పట్నం వెళ్ళావా లలితమ్మా!" మరొకరు.

"పట్నం నుంచి ఏం తెచ్చావే" అని మరొకరు దారి పొడుగునా తల్లీ కూతుళ్లను అడుగుతూనే ఉన్నారు ఆడవాళ్ళు.


"అప్పుడే చెబితే ఎట్లా! ఇంటికి రండి చూపిస్తా" కామాక్షి సమాధానాలు చెబుతూనే వుంది. ఆ మాటలు విన్న వాళ్ళందరికి చాలా కుతూహలంగా ఉంది! అదేమిటో వాళ్ళకి వెంటనే చూడాలనే వుంది.

కామాక్షి, లలితమ్మ ఇంట్లోకి రాగానే వీధి తలుపులు గడియ పెట్టుకున్నారు.

కాసులపేరు తీసి మరోసారి చూసుకున్నారు. ఇద్దరు టీ పెట్టుకుని తాగారు.

**వింత జగతి**

## బాబోయ్ సెల్‌ఫోన్స్!



2005 నాటికి, అమెరికా ప్రజలు వారు వాడుతున్న 130 మిలియన్ల సెల్‌ఫోన్లను పారేయాలని నిర్ణయించుకున్నారట! ఎందుకంటే వీటిల్లో ప్రమాదకరమైన, టైంబాంబులాంటి టాక్సిన్ పదార్థాలుండడంవలననట! అయితే ఇవన్నీ ఇండియా చేరవచ్చునని అంటున్నారు.

ఇప్పటికే ఇండియాలో 14.17 మిలియన్ల సెల్‌ఫోన్లు వినియోగంలో ఉన్నాయి. వీటి సంఖ్య 2005 నాటికి నూరు శాతం పెరుగుతుందని అంటున్నారు.

కామాక్షి గబగబా స్నానం చేసి ఇస్త్రీ బట్టలు వేసుకుంది. పౌడర్రు రాసి తిలకం బొట్టు పెట్టింది. పట్నంలో కొనుక్కు తెచ్చుకున్న పువ్వులు తలనిండా పెట్టుకుంది.

"అమ్మా! తయారయ్యానే" అంటూ తల్లి దగ్గరకు వచ్చింది. లలితమ్మ కాసులపేరు సంచీలోనుంచి తీసి కామాక్షి మెడలో వేసింది.

"ఎంత కళకళలాడిపోతున్నావే నా తల్లీ! నీ మెడ ఎంత నిండుగా ఉందే, నిన్నిలా చూసే అదృష్టం నాకు పట్టిందే" అంటూ మెటికలు విరిచింది.

"నా దిష్టే తగులుతుందే తల్లీ!" అంటూ చీపురుపుల్లలతో దిష్టి తీసి పడేసింది.

అంతలో వీధి తలుపు ఎవరో కొడుతుంటే వెళ్ళి లలితమ్మే తలుపు తీసింది.

వచ్చిన ఆడవాళ్ళందరు తలో విధంగాను తడుముకోకుండా సమాధానం చెప్పింది.

"తులమంటే మాటలా? పది వేలన్న మాట"

"అంత డబ్బే" తిరిగి ప్రశ్నలు.

"ఏదో! అప్పుడు అప్పుడు దాచుకున్నది పెట్టి చేయించాను పిన్నీ! పిల్ల సంబరం కంటె నాకే కావాలి చెప్పు?"

"నిజమే లలితమ్మా! నీలాటి జాగ్రత్త పరులు ఈ రోజు కాగడా వేసి వెతికినా కనబడరు?"

"అయినా దేనికైన ప్రాప్తముండాలి లలితమ్మా!"

"డబ్బు ఎందరికి లేదు! ఇలా పిల్లల సరదాలు తీర్చేవారు ఎందరేతల్లీ."

"ఎంతాలోచనే కామాక్షీ నీకు! నిజమే! మనం జాగ్రత్తగానే ఉండాలి. ఊరిడిమంది కళ్ళు దీనిమీదే ఉన్నాయి. అందరిని బుట్టలో పెట్టేశాం" లలితమ్మ గర్వంగా పలికింది.

"అమ్మా! అమ్మా! డబ్బుదాచి నా చేతికో వంకీ గాజులు చేయించవే అమ్మా!"

దానికేం భాగ్యమే అమ్మా! అలాగే చేయిస్తాను. రేపటినుంచి రేడియోలో సినిమా పాటలు వినడం మానేసి నాతోపాటు అప్పడాలొత్తవే! రెండు నెలలలో నీకు గాజులు చేయించేస్తానూ."

"తప్పకుండా అమ్మా!"

ఆ రాత్రి కాసులపేరు సంచీ తలకింద పెట్టుకున్నారు. మరోసారి తలుపుల గడియలు చూసుకున్నారు.

## కథలు రాయాలని వుందా?

### నూతన కథారచయిత(త్రు)లకు చక్కని అవకాశం. రచయితగా మీ ప్రతిభా పాటవాన్ని పెంపొందించుకోండి.

### ఉత్తమ కథకు రూ. 250/- బహుమతి.

క్రింద ఇచ్చిన అంశం ఆధారంగా, రెండు లేదా మూడు అరఠావులకు (ఒకవైపున) మించకుండా చక్కని కథను రాసి పంపించండి. కథ ఎటువంటి పరిస్థితులలోనూ మూడు అరఠావులకు మించరాదు. కథ స్వయంగా ఊహించి రాయాలి. లేదా ఏదైనా వార్తాపత్రికలోని 'వార్త' ఆధారంగా కూడా కథను అల్లవచ్చు.

ఇంతకుముందు ప్రచురించిన కథలను అనుకరించడం, కాపీ కొట్టడం చేయకూడదు. కథతోపాటు రచన నా స్వంతమేనన్న హామీ పత్రం జతపర్చాలి.

మీరు రాసే కథ మొదటిపేజీ లేదా చివరిపేజీ వెనక మీ పూర్తి చిరునామా (పోస్టల్ అడ్రస్) రాయడం మరవరాదు.

సెలక్టుకాని రచనలు తిప్పి పంపడం జరగదు. ఈ పత్రిక విడుదలయిన వారంలోగా కథ మాకు అందేలా పంపాలి.

మాకు వచ్చిన కథల్లో వారానికి ఒక ఉత్తమకథను ఎన్నిక చేసి ప్రియదత్త వారపత్రికలో ప్రచురిస్తాము.

ఈ ప్రచురించిన కథకు రూ. 250/- పారితోషికంగా

**ప్రముఖ వాస్తుశాస్త్ర నిపుణులు, స్వర్ణకంకణ గ్రహీత, వృక్షమిత్ర, గృహసంస్కర్త**
**శ్రీ గౌరు తిరుపతిరెడ్డిగారు ఎం.ఓ.ద్వారా రచయితకు అందజేస్తారు.**

వారం వారం ఇటువంటి రచన ఒకటి ప్రచురించడం జరుగుతుంది. మీ కథను 'అభ్యుదయం' శీర్షికకు ఎడిటర్ ప్రియదత్త సచిత్రవారపత్రిక, 103/1, లజ్ చర్చి రోడ్, మైలాపూర్, చెన్నై - 600 004 చిరునామాకు పంపాలి. కవరుమీద 'అభ్యుదయం శీర్షిక'కు అని రాయడం మరవకండి.

**'బ్రతుకు బుగ్గిచేసిన సారా'** అన్న అంశం ప్రాతిపదికగా రచన చేయాలి. - ఎడిటర్

ఇంకేముంది. దారిలో కనపడ్డ ఆడవాళ్ళంతా ఒక్కొక్కరే రావడం మొదలు పెట్టారు.

లలితమ్మ అందరిని చాపలు వేసి కూర్చో పెట్టింది.

కామాక్షి మెరుపులా వచ్చి వారి ముందు కూర్చుంది. కామాక్షి మెడ చూడగానే అందరి కళ్ళు జిగేలు మన్నాయి.

"ఎంత కొన్నావే?"

"ఎన్ని తులాలే"

"ఇంత డబ్బు ఎక్కడిదే."

చేత్తో పట్టుకుని కాసులపేరు చూస్తూ అందరు తలో ప్రశ్న వేశారు.

"మూడు తులాలు పెద్దమ్మా!" కామాక్షి లలితమ్మను పొగిడారు. లలితమ్మ సాధారణంగా ఏదో ఒకటి చేసి ఇంట్లో ఉంచుతుంది. ఆ రోజు అందరికి పేలాల ఉండలు పెట్టి పంపించింది. ఆనోట ఆనోట కామాక్షి కాసులపేరు సంగతి ఊరంతా మరునాటికి పాకిపోయింది.

"కామాక్షీ! నీ కాసులపేరు అందరికీ నచ్చిందే" లలితమ్మ కాసులపేరు తిరిగి డబ్బాలో పెడుతూ అంది.

"ఈ ఊళ్లో ఇలాంటి కాసులపేరు ఎవరికుందే అమ్మా! మనం జాగ్రత్తగా ఉండాలె! నిజంగా బంగారం అనుకుని ఏ దొంగాడైనా రాగలడు."

ఎక్కడ ఏ చప్పుడైనా తల్లీ, కూతురు లేచి ఇల్లంతా చూస్తూనే ఉన్నారు.

మరునాడు మంగమ్మ గారింట్లో మనవడి పుట్టినరోజు, కామాక్షి కాసులపేరు వేసుకుని అందరికంటె ముందు బయలుదేరింది.


అక్కడ అందరికి కామాక్షి కాసులపేరు సంగతే! అందరి మధ్యలో మహారాణీలా కూర్చుంది కామాక్షి. అందరు ఆమె చుట్టూ చేరారు. ఎన్నో విధాల కాసులపేరును పొగిడారు.

"కాసులపేరు వల్ల తనకి ఎంత పేరు ప్రతిష్టలు వచ్చాయో" అనుకుంది కామాక్షి.

**(మిగతా వచ్చే సంచికలో)**

# కామాక్షి - కాసులపేరు

## - వాసా ప్రభావతి




(గత సంచిక తరువాయి)

**కామాక్షి ఇల్లు చేరుకుంది. అక్కడ జరిగిన సంగతి తల్లితో చెప్పి మురిసిపోయింది.**

**"కామాక్షి నా తల్లి! ఉన్నావా?" అంటూ పక్కింటి తాయారమ్మగారు తయారై వచ్చింది.**

"ఏమిటి పిన్నీ బాగున్నావా?" లలితమ్మ పలకరించింది.

"ఏం లేదమ్మా! మా అమ్మాయి తోడికోడలు చెల్లెలు పెళ్ళికి వెళ్ళాలమ్మా! ఓ మాటు మీ కాసులపేరిస్తే వెళ్ళి వస్తుందమ్మా!" ఆస్మా పేషెంటులాగా ఆయాసపడుతూ అడిగింది.

"అలాగా తాయారమ్మ పిన్నీ! కామాక్షి పిచ్చిది పిన్నీ! దానికి కాసులపేరంటే ప్రాణం! అదిలేందే అన్నం తినదు. నిద్రపోదు! ఏమీ అనుకోకు పిన్నీ! కాసులపేరు నాదికాదుగా! నా కూతురు కాసులపేరు ఎవ్వరికీ ఇవ్వదు పిన్నీ!"

"పొద్దుటే ఇచ్చేస్తుందే లలితమ్మ తల్లీ!"

"అదేం లాభంలేదు పిన్నీ! నువ్వెళ్ళిరా! అనవసరంగా ఆలస్యమవుతుంది. అదెలాగు కాసుల పేరివ్వదు." లలితమ్మ తొందరచేస్తుంటే

## కథా రచయిత(త్రు)లకు మనవి

'ప్రియదత్త' సకుటుంబ సచిత్ర వార పత్రికకు కథలు పంపేవారు ఈ క్రింది విషయాలు గమనింప కోరతాము.

★ కథ అర ఠావు సైజులో 8 పేజీలు మించరాదు.

★ కథ తమ స్వీయ రచన అని, అముద్రితమని, హామీ పత్రాన్ని విధిగా జతపరచాలి.

★ కథ చివరిభాగంలో, చిరునామాను వ్రాయాలి.

★ కథలను త్రిప్పి పంపగోరువారు తగినన్ని స్టాంపులంటించిన స్వంత చిరునామా గల కవరును జతపరచాలి. – ఎడిటర్

తాయారమ్మ యింక ఉండలేక యింటికి బయలుదేరింది.

ఆమె వెళ్ళగానే ఇద్దరూ తలుపువేసుకుని గడియ పెట్టుకున్నారు.

"ఇదెక్కడి బాధే తల్లీ! ఇలా చంపేస్తున్నారు! ఎలాగో అలాగ పంపించేసానే కామాక్షీ!" ఆవిడ గుండెలమీద వేసుకున్న చేతులు తీసేసింది.

"ఎలాగో అలాగ ఈ గండం గడిచిందే అమ్మా!" కామాక్షి తల్లిని కౌగలించుకుంది.

మరునాడు మధ్యాహ్నమయింది. పొద్దుట నుంచి ఎవరూ రానందుకు తల్లీ కూతుళ్ళు సంబరపడిపోయారు. పొద్దుట్నుంచి వీధి తలుపులు వేసుకునే ఉన్నారు. అప్పుడే వీధి తలుపులు తెరచుకుని అప్పడాలు ఒత్తుకుంటున్నారు.

అంతలో కాంతమ్మ అక్కడకు వచ్చింది.

"ఏమే కాంతం బాగున్నావా!" లలితమ్మ పలకరించింది. ఆమె అంత ప్రమాదం మనిషి కాదనుకుంది లలితమ్మ.

"ఏమే కామాక్షి! నీ కాసుల పేరు ఒకసారి యిస్తావా? మీ బావగారు నీ కాసులపేరు చూస్తారుట! నాక్కూడా చేయిస్తానంటున్నారు. ఒకసారి కంసాలికి చూపించి తీసుకువస్తాను!"

లలితమ్మకు పచ్చి వెలక్కాయ గొంతులో పడ్డట్టయింది. నోట మాట రాలేదు.

"కాంతమ్మక్కా! నా కాసులపేరు బావగారికి అంతగా నచ్చిందా! నీకూ కాసులపేరు చేయిస్తారా! మనిద్దరం ఒకేసారి పెట్టుకోవచ్చు! అయినా మళ్ళీ యిలాంటి కాసులపేరే ఎందుకు? మరోరకం చేయించుకుంటే బాగుంటుంది. మనిద్దరం ఎప్పుడైన ఒకరిది మరొకరు పెట్టుకోవచ్చు. కంసాలి దగ్గర బోలెడన్ని రకాలుంటాయి. ఇక్కడికే పట్టుకురమ్మను. నేనే నీకు సెలక్టు చేసి పెడతాను".

కామాక్షి మాటలకి కాంతమ్మ మరోసారి అడగలేక "సరే కామాక్షి!" అంటూ అక్కడ నుంచి వెళ్ళిపోయింది. కూతురు తెలివికి లలితమ్మ మాత్రం కళ్ళు తేలేసింది.

"ఇదంతా ఏదో గూడుపుఠానీయేమో! అందరి దృష్టి మన కాసులపేరు మీదనే ఉందమ్మా!"

"ఇదెక్కడి బెడదవచ్చి పడిందే తల్లీ! వీళ్ళ నోర్లు పడిపోను. వీళ్ళ కంట్లో పువ్వులెయ్యా! వీళ్ళ కాళ్ళు పడిపోను."

తేరుకున్న లలితమ్మ తిట్టడం మొదలు పెట్టింది.

ఆరోజు పేరమ్మత్త కూతురు పెళ్ళి. లలితమ్మ కామాక్షి ముందుగానే బయలుదేరి పెళ్ళికి వెళ్లారు.

ఎవరైన కాసులపేరు అరువు అడుగుతారని ఓ పక్క భయపడుతున్నారు. మరోపక్క ఎవరెనా దొంగిలిస్తారేమోనని భయపడుతున్నారు? తల్లీ కూతురికి కాసులపేరు సంగతి తప్ప మరో సంగతే లేదు.

"ఇదేమిటే? ఈ కాసులపేరు ఇంత తేలిగ్గా ఉంది. అసలు బరువే లేదు. మూడు తులాలు

## ఈవారం ఆణిముత్యం

ప్రియదత్త పాఠకులకు, మామూలు కథలతో బాటు వారం, వారం నాటి- నేటి మేటి రచయితల కథలు ఒక్కొక్కటిగా అందించ సంకల్పించాము. కథా రచనపట్ల అవగాహన పెంపొందించుకునేవారికి, కథా రచయితగా రాణించాలని ప్రయత్నించేవారికి ఈ కథలు మార్గదర్శకంగా, శిక్షణా పరికరంగా ఉపయోగించగలవు.

ఈ వారం ప్రముఖ కథా రచయిత్రి వాసా ప్రభావతి రచన 'కామాక్షి-కాసులపేరు' ప్రచురిస్తున్నాం. – ఎడిటర్


గ్యాస్ ట్రబుల్
మలబద్ధకము
అజీర్ణము తో
బాధ పడుతున్నారా?
క్యాప్‌జైమ్
చూర్ణమ్ ను వాడండి


తయారుచేయువారు :
చంద్రిక ఆయుర్వేదిక్ ఫార్మసీ
విజయవాడ-9
మార్కెట్ చేయువారు :
రామా మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ & కో.,
పార్కు రోడ్, విజయవాడ-1
ఫోన్ : 2424133

ఎక్కడ ఉంటుందే" ఎవరు సంతోషంగా ఉన్నా చూడలేని ఓ యిల్లాలు తోచినట్లు మాట్లాడుతూనే ఉంది.

"ఇంకొంచెం పొడవు ఉండవలసిందే! కొంచెం పొట్టిగా ఉందే కామాక్షి!" మరో ఆవిడ వ్యాఖ్యానం చేసింది.

"కాసులు మరీ చిన్నవిగా ఉన్నాయి. మా అమ్మమ్మ కాసుల పేరులో కాసులు రూపాయి కాసంత ఉండేవి." ఎవరు ఏది పెట్టుకున్నా చూడలేని మరో వనితామణి నోటి దురుసుతనం బయట పెట్టుకుంది.

కామాక్షి ముఖం ముడుచుకుపోయింది. ఎంతకాదనుకున్నా వారి మాటలు భరించలేక పోతోంది. లలితమ్మ వాళ్ళని మనస్సులోనే తిట్టుకుంటోంది.

అంతలో అటుగా వచ్చిన పేరమ్మ "కామాక్షి అందరికి బొట్లు పెట్టవే?" అంటూ పురమాయించింది.

కామాక్షి సంబరంగా ఆవిడ వెంట కదిలింది. ఓపక్క పెళ్లవుతోంది. బాజాలు మోగుతున్నాయి. కామాక్షి అందరికి బొట్లు పెట్టి పన్నీరు జల్లుతోంది.

వయసు వచ్చిన మగపిల్లలంతా పెళ్ళి మండపంచుట్టూ చేరారు. ఆడపిల్లలందరిలో కళకళ్లాడిపోతున్న వారి దృష్టి కామాక్షి మీద పడింది. కామాక్షి కూడా వారిని ఓరగా చూస్తూనే ఉంది.

"కామాక్షీ! కళకళ్లాడిపోతున్నావే తల్లీ!" అంటూ కామాక్షి బుగ్గలు నొక్కింది నాంచారమ్మ. కామాక్షికి వరుసకు మేనత్త అవుతుంది ఆవిడ.

లలితమ్మ ఆవిడ కలిసి మెలిసి ఆప్యాయంగా మాట్లాడుకున్నారు.

"నువ్వు" ఊ అంటే నాకొడుక్కి నీ కూతుర్ని చేసుకుంటానే అంది ఆవిడ. కాసుల పేరు బయటవాళ్ళకి వెళ్ళిపోతుందేమోనని ఆవిడ బాధ!

"అంతకంటేనా" ఒదినా!" అంటూ లలితమ్మ ఆవిడ రెండు చేతులూ పట్టుకుంది.

"నా కొడుకును పిలుస్తానుండు. మరదల్ని చూసుకుంటాడు." అంటూ ఆవిడ కొడుకును పిలుచుకు వచ్చింది.

"ఒరే! నీ పెళ్ళామురా!" అంటూ కామాక్షిని చూపించింది.

సుబ్బా అని పిలవబడే సుబ్బారావు కామాక్షిని చూసి "హలో" అన్నాడు.

"హాయ్" అంది కామాక్షి.

లలితమ్మ ఆశ్యర్యంగా చూస్తోంది.

"నా కొడుకు బి.ఎ. చదువుతున్నాడే! కానీ కట్నం అక్కరలేదు తెలుసా! ముహూర్తాలు పెట్టించు" అంటూ ఆజ్ఞాపించింది నాంచారమ్మ.

"అలాగే ఒదినా" అంటూ సమాధానమిచ్చింది లలితమ్మ! లలితమ్మకి లోపల చాలా భయంగా ఉంది.

ఆ కాసులపేరు బంగారంది కాదని తెలిస్తే నాంచారమ్మ పెళ్ళిలో ఏ అల్లరి చేస్తుందోనని

## సంకేతాలు..!!



రైలు చక్రాలు తీసే పరుగులు..అవి
ప్రయాణీకుల గుండె చప్పుళ్ళు..!
పరిశ్రమల్లో తిరిగే యంత్రాలు..అవి
కార్మికుల కృషికి గీటురాళ్ళు..!
పిల్లలు గీసిన చిత్రాలు..అవి
వారి మనోభావాలకు ప్రతిబింబాలు..!
దేవుని పవిత్ర రథచక్రాలు..అవి
పుడమి తల్లి సమర్పించే నీరాజనాలు..!
చల్లని మలయ పవనాలు..అవి
ప్రకృతికి ప్రసాదించిన వరాలు..!
చరిత్ర పుటల్లోని అక్షరాలు అవి
సమగ్ర విజ్ఞానానికి కరదీపికలు..!
దైవజ్ఞులు పరిశీలించే రాశి చక్రాలు..అవి
మన భవిష్యత్తుకు పునాది రాళ్ళు..!
మన హస్త రేఖల రూపాలు..అవి
జీవన యానానికి సోపానాలు..!
వేదాల ఆవిర్భావం..అవి
మన ఆత్మ జ్ఞానానికి సాక్షాత్కారం..!
భూ పరిభ్రమణాలు..అవి
కాలచక్ర గమనానికి సంకేతాలు..!

**- తంగెళ్ల పాండురంగ శర్మ**

కంగారు పడుతోంది. కామాక్షి మాత్రం చాలా ధైర్యంగా వుంది. పెళ్ళయితే మాత్రం "నా కాసులపేరు నా పెట్లోనే దాచుకుంటా! ఆవిడను నా కాసులపేరు ముట్టుకోనిస్తానా?" అనుకుంటూ మరింత హుందాగా నడుస్తోంది.

ఆ సాయంకాలం భోజనాలు వడ్డిస్తుంటే చాటుగా వచ్చి సుబ్బారావు కామాక్షి జడపట్టుకు లాగాడు.

ఇద్దరు ముసిముసి నవ్వులు నవ్వుకున్నారు. మరోసారి ఎవ్వరు చూడకుండా కామాక్షి తన జడ కుచ్చులతో అతని నడ్డిమీద కొట్టి పారిపోయింది. సుబ్బారావు గాలిలో తేలిపోయాడు మరునాడు సుబ్బారావు, నాంచారమ్మ వెళ్ళిపోయారు. వెళ్ళేటప్పుడు మరోసారి పెళ్ళి సంగతి హెచ్చరించి వెళ్ళింది నాంచారమ్మ!

"పూట గడవటమే కష్టంగా వుంటే ఈ పెళ్ళి ఖర్చు ఎలాగే" లలితమ్మకు చెప్పలేని భయం పట్టుకుంది.

"నాలుగు రోజులు తల్లీ కూతురు పెళ్ళివారింట్లో హాయిగా కాలక్షేపం చేసారు. ఆ నాలుగు రోజులు కామాక్షి మెడలోనుంచి కాసులపేరు తియ్యనే లేదు. ఏ అర్ధరాత్రో తీసి పెట్లో దాచేది. తెల్లారకుండా ముస్తాబై మళ్ళీ వేసుకునేది. అందరూ కామాక్షి అదృష్టాన్ని పొగుడుతూనేవున్నారు.

"లలితమ్మా ఈ రోజుల్లో ఆడపిల్లల పెళ్ళంటే మాటలా! వెతక్కుండానే సంబంధం దొరికిందే! ఎంతైనా కామాక్షి అదృష్టవంతురాలే" అన్నారు కొందరు.

"బంగారు కాసులపేరు చేయించావు? బంగారంలాంటి అల్లుడు దొరికాడమ్మా! కామాక్షి అదృష్టవంతురాలే" అలా ఎన్నో మాటలు వినబడుతున్నాయి.

కామాక్షి, లలితమ్మ పొద్దుటే లేచి ప్రయాణానికి తయారవడం మొదలుపెట్టారు. కామాక్షి తల్లి కంటె ముందు ముస్తాబై కూర్చుంది.

"అమ్మా! అమ్మా! కాసుల పేరివ్వవే" అంటూ తల్లిని తొందరచేసింది.

"ఉండవే? ఏకంగా పెట్టె ఒకేసారి తీస్తానుండు" అంటు లలితమ్మకూడా స్నానం చేసి వచ్చింది.

పెట్లోనుంచి చీర తీసుకుని కట్టుకుంది. తరువాత కాసులపేరు పెట్టి కామాక్షికి అందిం



# ఆరోగ్యానికి ఐదు సూత్రాలు

**1. ఒత్తిడి తగ్గించుకోండి:** జీవితంలో ఒత్తిడి రాకుండా ఉండటం అసాధ్యం. అయితే సమస్యలు వచ్చినప్పుడు విపరీతంగా ఒత్తిడికి లోనైనపుడు కోపం, చికాకు, దుఃఖం వంటి భావోద్వేగాల ప్రభావం ముఖం, కండరాలపై పడుతుంది. దాంతో ముఖంపై ముడతలు ఏర్పడతాయి. ఈ పరిస్థితి రాకుండా సమస్య గురించి హృదయంలో కాక మెదడుతో ఆలోచించండి. పరిష్కారం దొరుకుతుంది. మీపై ఒత్తిడి కూడా తగ్గుతుంది.

**2. సరైన నిద్ర:** నిద్రించే సమయంలో ముఖ కండరాలు విశ్రాంతి పొందడం వల్ల ముఖం విప్పారుతుంది. అందుకే రోజుకు కనీసం ఆరు నుంచి ఎనిమిది గంటల నిద్ర తప్పనిసరిగా ఉండాలి. నిద్ర పట్టని టెన్షన్ అన్ని రకాలా పీడిస్తుంది. చికాకును కలిగించి మళ్ళీ ఒత్తిడికి గురి చేస్తుంది. నిద్ర పట్టకపోతే చిన్న చిట్కాను పాటించండి. గోరు వెచ్చటి నీటితో స్నానం చేయండి. గోరు వెచ్చని పాలు త్రాగండి.

**3. ఆహారం:** చక్కటి ఆరోగ్య ప్రభావం చర్మంపై కనిపిస్తుంది. ముఖంలో కాంతి ఆరోగ్యం గురించి చెప్పకనే చెబుతుంది. పౌష్టికాహార లేమి ప్రత్యక్షంగా చర్మంపై ప్రభావం చూపుతుంది. కాబట్టి ప్రొటీన్లు, పప్పు పదార్థాలు, బీన్స్ తదితర పౌష్టికాహారాన్ని తీసు కోవడం తప్పనిసరి.

**4. చర్మ సంరక్షణ:** చక్కటి నున్నటి చర్మం లేకుండా ఏ మేకప్ కూడా అందాన్ని ఇవ్వదు. అందుకోసం సరైన చర్మ సంరక్షణ ఎంతో అవసరం. ఇందుకోసం చర్మాన్ని శుభ్రంగా ఉంచుకోవడం తప్పనిసరి. రోజుకు రెండు మూడు సార్లు ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. దీంతో చర్మంలో తెరుచుకుని ఉండే రంధ్రాల సంఖ్య తగ్గుతుంది. చర్మంలో నిలకడ ఉంటుంది. సరైన మాయిశ్చరైజర్‌ను వాడాలి.

**5. ధ్యానం చేయాలి:** ప్రతి రోజూ ఉదయం అరగంట, రాత్రి అరగంట క్రమం తప్పక ధ్యానం (మెడిటేషన్) చేస్తే, మనసు, ఆరోగ్యం అన్నీ ప్రశాంతంగా ఉంటాయి. కోపం రాదు. ప్రేమ తత్వం వస్తుంది. అందరితో కలిసి మెలిసి ఉండగలరు. ఆరోగ్యానికి ఈ ఐదు సూత్రాలు పాటిస్తే చాలు.

**– డి.బిందు భరణి**

చింది.

కామాక్షి పెట్టె తెరచి గబగబా కాసులపేరు వెళ్లో వేసుకుంది. రోజులాగే అద్దం చూసుకున్న కామాక్షి కెవ్వున అరిచింది.

"ఏమయిందే" పెట్టికి తాళం పెడుతున్న లలితమ్మ తలెత్తి చూసింది.

"అమ్మా! కాసులపేరు" కామాక్షి చెప్పలేకపోయింది.

"ఏమయిందే" తల్లి రెట్టించింది.


"కాసులపేరు తెల్లబడిపోయిందమ్మా!" కామాక్షి వెక్కి వెక్కి ఏడ్చింది.

"ఏడవకే ఎవ్వరైనా చూస్తే బాగుండదు. ఆ కాసులపేరు తీసి పెట్లో పెట్టేసెయ్యి" లలితమ్మ తొందర చేసింది.

కామాక్షి కాసులపేరు తీసి పెట్లో పెట్టేసింది.

"కంగారుపడకు. పట్నం వెళ్ళి మళ్ళీ బంగారు నీరు పూయిద్దాము లేమ్మా! ఏడవకు." తల్లి మాటలకు కామాక్షి ఏడుపు మానేసింది.

"అదేమిటి కామాక్షీ! కాసులపేరు వేసుకోలేదమ్మా" పేరమ్మత్త ఎదురుగా వచ్చి అడిగింది.




"దారిలో దొంగలభయమని పెట్టెలో భద్రంగా దాచానొదినా" లలితమ్మ ఠక్కున సమాధానమిచ్చింది.

అక్కడే నిలబడితే మరెవరైన కాసులపేరు సంగతి అడుగుతారేమోనని భయపడింది కామాక్షి.

లలితమ్మ పెట్టె చేతపట్టుకుని ముందుకు అడుగులేసింది. తల్లి వెనకే కామాక్షి నడిచింది.

లలితమ్మ అప్పడాల పిండి కలుపుతోంది.

"నాకింక ఒంకీ గాజులు వద్దమ్మా! బంగారు మెరుగులు పెట్టించుకోలేక చావాలి." అంటూనే కామాక్షి తల్లికంటే చురుగ్గా అప్పడాలు తయారుచెయ్యడం మొదలుపెట్టింది.

"నువ్వింత చురుగ్గా పనిచేస్తే ఇంకేం కావాలే తల్లీ! నీ పెళ్ళి ఘనంగా జరిపిస్తానే. ఆ మాయదారి వస్తువులు మనకెందుక్కానీ నీ కాసులపేరుకి మాత్రం ఎన్నిసార్లేనా మెరుగు పెట్టిస్తానే! అంతా ఆ కాసులపేరు మహిమే తల్లీ!"

చిలిపిగా నవ్వుతూ సుబ్బారావు కామాక్షి కళ్ళముందు నిలిచాడు.

ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ కామాక్షి మరింత పట్టుదలతో అప్పడాలు తయారు చెయ్యడం మొదలు పెట్టింది. *